Master says that "For those who want to have at least a peep into the Reality the proper method shall, in my opinion, be that which touches the inner core of the heart. The external means usually adopted for the purpose are really of no avail and do not lead one towards the goal." Many of the aspirants do japa of name or some mantra and this they resort to as their mind is not coming to control as they desire and they do not have the faith in the method of the Master. They do in fact also go on thinking, ruminating and philosophizing on the sacred mantras or slokas. A few more are even capable of instantly composing their poems of praise and flattery of the Master also. There are many more ingenious methods adopted by them.

10. Let us first understand the human struggle as such. The very state of our being human is a problem because we find we are in an in between state. Spiritual aspirants know that we have awakened from a lower state, a plant or animal form where we were in a state of being and in harmony, but without awareness. We have not yet reached a state of being in harmony with awareness. This in-between state is the human struggle, a struggle not only for those who are on any kind of path of attempting to find the self, but for every single human being, regardless of their state of development, their character or their endeavour. The only difference between those who work actively toward finding themselves and those who do not is that the former bring this very

struggle into awareness, while the latter are unaware of it. Our fight is to find the state of our being while in awareness. With awareness, we can reach a proper combination of activity and passivity, action and inaction. We are often confused about this.

11. During meditations it is common for many to lose awareness and many do confuse this state with that of nothingness or balance. I have on earlier occasions tried to share my knowledge about the differences between torpor and balance or equanimity. A child learning cycling is terribly concerned about the balance but as it matures in the art of cycling it is not even aware of the state of balance though awareness per se cannot be ruled out. Till we mature in a similar fashion in the science and art of meditation the problem persists. In our meditations we do struggle to overcome the obstructions which it may be better to express as 'knock outs' that come from unawareness. It is one of our prejudices to consider unawareness as unreality or untruth. In such a case our deep sleep will be an unreality and that is ridiculous. But deep sleep does not give the knowledge that the fourth state gives during meditation. This fourth state intimates us the knowledge that all is simple and pure spirituality. The need to go beyond the state of deep sleep or unawareness may be expressed as the struggle between spirit and matter. Matter in this context is to be taken as the net result of unawareness. Humanity has attempted mastery over sloth or matter in many ways, but in the final analysis

it always meant mastery over sloth, inertia and untruth in us, personally.

12. Admittedly many aspirants resort to means and methods that they learnt from books or other elders and some times their earlier Guru. As they say 'habits die hard', We should realise our notions of our true nature borrowed from various sources have to be given up and discover our own reality through our anubhava. But this is possible only when we discover our own unreality, the wrong notions and wrong conclusions based on them and avoid pseudo solutions and evasive solutions. As Dr. K.C.V. puts it, it is only when we become naked like that bereft of all our resourcefulness do we gain access to the realm of the divine. As our consciousness gets settled in such a nakedness and a recurrent awareness of our non being is gained due to Pranahuti we slowly but definitely begin to think and act from the core of our being or is it non-being? It is only when we think and act from the core our identity in the stream of universal consciousness do we gain the capacity to reach and affect the core of others, regardless of whether or not they themselves are in our path.

13. When we touch the core of the main stream of consciousness we experience our self identity as subservient to that consciousness that is universal and all loving. This is the true self we arrive at during meditations and work on co aspirants. When our experience of self, of others and of life is not distorted but in

accord with reality, we start expressing all the benign forces or divine qualities like reason, love, understanding, insight, strength, resiliency, flexibility, adaptability, creativity that your real life is endowed with. We start expressing adequately and are understood because our real nature is free. In such a true state of consciousness we are always in a position to discriminate and decide in all matters because fear and anxiety are gone. In making a proper and mature choice we start to distinguish between that which is real, valid, and constructive and that which is not. All this happens because we accepted the few moments of silence during meditation and also persevered in the path as per the method of the Master and thereby avoided getting into difficulties in the path.

14. When we understand the love and compassion of the divine in granting us the few intimate moments during meditation we will be able to understand through imperience that the quietude, calmness, peace, silence and stillness are not to be taken to be identical states of mind. We understand that all these are states of a deepening order of consciousness, silence being the deepest. In a state of deep silence, there are no thoughts, feelings or mental movements that can disturb or alter the peace of the inner-being. We also understand that the human mind gets absorbed in the core of silence where it touches the original source of energy, love, purity and bliss of The Being. We find over

a period of time that the mind is transmuted into the divine mind or Brahmand mind where the silence is in fact a conversation of the aspirant with the Master. Silence learnt during meditation are the alphabets of the language of God and one needs to improve on this intimacy.

15. Master asserts that it is only when a worthy Master of calibre comes up to our help that we are able to tear off the various sheaths that limit our freedom and make our passage to the Absolute Reality smooth and easy. We know that there are plexuses, centres and sub-centres which also bar our progress and we need to pass through these in our pursuit of Reality. Difficulties and complications arise mainly by the effect of our wrong thinking and practice, which we have to clear off through the process of cleaning. To sum up in the words of the Master ‘In short, the help of the Master, who has himself traveled the entire distance and has developed in himself the Divine force, is therefore of immense value. It is then alone that the Divine force begins to flow into the abhyasi from the Divine centres. This subtle force is very strong, so much so that in higher regions even if an abhyasi attempts to go up he is pushed down by the effect of this strong flow of the force. In that case it is only the Master's dynamic force that pulls him up through the flow and enables him to have a view of Reality.’

16. Depending on our own resourcefulness may be suicidal in spiritual path. To quote the Master ‘In the first place he must have full trust in the Master and must fully cooperate with him in every respect. If it is so he will positively go on developing day by day, and begin to feel himself changed and transformed.’

17. To conclude in the words of the Master “It is really the state of self-surrender in which one, as a true devotee, surrenders himself completely to the will of God, the Master, basking in the sunshine of His Grace. That is the relationship between the Master and the devotee, which is to be maintained all through because that was the only relationship that had finally brought us up to that highest level of super-consciousness. It is only here that the true character of our being is revealed. But if the idea of freedom lingers still, or he has a feeling of it in any way, he is not free from the shackles. When the consciousness of freedom is also gone, one finds himself lost in the maze of wonder. The idea of Reality even is not there. He feels that he is not keeping pace with Infiniteness. The condition can better be described either as having been dissolved in toto, or that Infinity has been poured into us in toto. When everything is dissolved, one finds himself nowhere. Absorbency in Brahman commences, but we push on still to attain the last stage destined for a human being.’’

18. May this promised destiny for all of us come true soon.

Pranams.

> The system which he brought to light provides easy means for the highest spiritual advancement along with due discharge of our worldly duties and responsibilities. Similar in spirit was the practice in vogue in the time of Lord Krishna, through which he imparted spiritual training during his time. But in course of time the system, having been relegated into oblivion, was completely lost. Now the same old system has been revived and brought to light in new colours by our great Master who had beyond doubt come into the world for this very purpose. Blessed are those who had the good fortune of having been associated with him. He was beyond all shortcomings and had in this respect no parallel.
>
> \- **Pujya Sri Ramchandraji Maharaj**

# గురువర్యుల చేయూత

**– పూజ్య బాబూజీ మహరాజ్**

ప్రపంచ శాంతి అవసరం యీనాడు సర్వత్ర గుర్తించబడుతోంది. అధికారంలో ఉన్న వారు దాన్ని సాధించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కాని ఆ ఉద్దేశానికై అనుసరించే విధానాలు యింతవరకు సత్ఫలితాలను యిస్తున్న సూచన కనబడడం లేదు. ప్రపంచ శాంతికి చేసే ప్రయత్నాలు ఎక్కువ ఫలప్రదమైనట్లు కానరావడం లేదు. కారణం ఏమిటంటే అవి కేవలం బాహ్యాపరమైనవై, సమస్య యొక్క అంచులను మాత్రమే స్పృశిస్తున్నాయి. వాస్తవానికి వ్యక్తిగత మనస్సు యొక్క అంతరిక స్థితిని పరిశీలిస్తే కాని ప్రపంచ శాంతి ఎన్నటికి సాధ్యం కాదు. ప్రపంచ శాంతికి వ్యక్తిగత శాంతితో సూటిగ సంబంధం ఉంది. అందుకు వ్యక్తిగత మనస్సును కావలసిన స్థాయికి తీసుకొని రావలసి వుంది. వ్యక్తిగత మనస్సును సుస్థిర విరామ ప్రశాంత పరిస్థితికి తీసుకొని వచ్చినట్లయితే, ప్రపంచంలో ప్రతి వస్తువు అతడికి అదేరకంగ కనబడుతుంది. అందువలన ప్రతివ్యక్తిలోను శాంతి, సంతృప్తిస్థితిని పెంపొందించడానికి పద్ధతులను తెలుసుకోవడం ముఖ్యావసరం. ఈ విధంగ ప్రపంచశాంతిని పొందడానికి మనం చేయవలసినదంతా కూడా ప్రజల ఒక్కొక్కరి మనఃప్రవృత్తులను

రూపొందించడం. అనగా మితత్వస్థితిని ప్రవేశ పెట్టడానికి, మనస్సును సరైనవిధంగ క్రమబద్ధం కావించాలి. ప్రపంచంలో శాంతిని తీసుకు వచ్చే మార్గం యిదొక్కటే. కావున మనందరం వ్యక్తిగతంగా మనశ్శాంతిని పెంపొందించుకోడం అత్యవసరం. కాని అది ప్రత్యేకంగ ఆధ్యాత్మికత పరిధికి సంబంధించినది. కావున అందుకు ఆధ్యాత్మిక పద్ధతులనే అనుసరించడం అవసరం అవుతుంది.

స్వామి వివేకానంద చెప్పినట్లు హిందూ మతం యొక్క అతి గొప్ప విశిష్టత ఒకటి ఏమిటన అది ఉన్నతోన్నత జీవితాదర్శాలను పొందడానికి ప్రజల ప్రతి ఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకు తగిన విధానాలను, పద్ధతులను అందజేస్తుంది. ఇందుకొరకు, దీనిలో కొందరికి విగ్రహాలు, ప్రతిమల ఆరాధన, యితరులకు దేవుళ్ళు, దేవతల ఆరాధన, ఇంకను యితరులకు సాకార నిరాకార ఆరాధన మొదలైనవి ఉన్నాయి. ఇంకను ఎక్కువ సామర్థ్యము కలవారికి ఇతర మార్గములగు ఉపాసన, భక్తి, జ్ఞానము మొదలైనవి కలవు. ఇంకా ఉన్నతమైన ఆదర్శాల సిద్ధికోసం యోగమార్గం ఉంది. అది వివిధ తరగతులుగ విభజింపబడింది. అందులో హఠయోగం, రాజయోగం కూడ ఉన్నాయి. ముక్తినికాని, సంపూర్ణ విమోచనను కాని పొందడానికి పూర్వం ఉన్న ఋషులు, ప్రస్తుతం ఉన్న

ఋషులు దాదాపు అందరు రాజయోగము ఒక్కటి మాత్రమే మానవుడు చేరుకోగలిగిన చివరి స్థితివరకు విజయాన్ని నిశ్చయంగ కలిగిస్తుందనే విషయంలో అంగీకరిస్తారు. సంపూర్ణ విమోచనానికి అంకితమైన ప్రతి ఒక్కడు త్వరగానో ఆలస్యంగానో ఆ మార్గానికే వచ్చి తీరాలి. ఇంతవరకు రాజయోగముగా తెలియబడిన ఆ పద్ధతినుండి అనవసరమైన వాటిని తొలగించి, కొన్ని సవరణలు, మార్పులతో సహజమార్గము రాజయోగ పద్ధతులకు అత్యంత సన్నిహితంగ నడుస్తుంది.

అంతరిక శాంతిని పొందడానికి మనస్సును సరిగా క్రమపరచడం అవసరం. కావున మానవుడి యింద్రియ వాంఛల ఫలితంగ అలజడికి గురైన మనఃప్రవృత్తులను సక్రమంగా రూపొందించడాన్ని మొదటి మెట్టునుండి గమనించాలి. ఆ ప్రయోజనం కొరకు చేసే ప్రతి సాధన యొక్క మూలోద్దేశం నిజానికి యిదే అయి ఉండాలి. సాధకుడి మనఃప్రవృత్తులలో మితత్వాన్ని నిశ్చయంగ కలుగచేయకపోయి నట్లయితే ఏ సాధన అయినా ప్రయోజనకరం కాదు. తన మూలస్థితి యందు పరిశుద్ధంగాను, క్రమబద్ధంగాను ఉన్న మనస్సు యిప్పుడు యింద్రియాల సంపూర్ణ ప్రభావం వలన చెడిపోయి కలుషితమయింది. ఇప్పుడు దానిని సరిచేసి సక్రమం కావించాలి. దీనికి బాధ్యత పూర్తిగా సాధకునిపైనే ఉంటుంది. దాదాపు

సాధనలన్నింటికి గల మూలోద్దేశం ఒక్కటే అయినప్పటికి అది నిర్లక్ష్యం చేయబడుతోంది. మనస్సును అదుపులో పెట్టడానికి సాధారణంగ అనుసరించే కఠిన తపశ్చర్యలు, శరీర శోషణ మొదలైన పద్ధతులు మనస్సును దాని తప్పుడు పోకడలనుండి తప్పించలేవు. అవి చెడుని లోపల అణచి ఉంచడానికి మాత్రమే ఉపయోగిస్తాయి. ఎప్పుడైన విధివశాన్న ఆ అదుపు ఏదోవిధంగా సడలించబడినప్పుడు, ఆ చెడు లక్షణం ఛేదించుకుని బయటకు వస్తుంది. అందువలన మనస్సును అధీనంలోకి తెచ్చుకోడానికి దానిని అణచడం, నిరోధించడం, శోషించడం కాక, దాన్ని క్రమేపీ రూపొందించాలి. ఈ సమస్యకు నిజమైన పరిష్కారం అందులో మాత్రమే వుంది. అదే దాన్ని తప్పుడు పోకడల నుండి తప్పించగలదు.

సాధారణంగా జనులు స్పృహ లేని స్థితిని, జడత్వ స్థితిని సృష్టించుకోవాలని మనస్సును సహజంగా పనిచేయకుండ ఆపివేయాలని మొదట ఉద్దేశపడతారు. నేటి గురువులు కూడ ప్రజలలో విశ్వాసాన్ని కలుగజేయాలని ఆతృతతో అటువంటి పద్ధతులే ఉపయోగిస్తారు. వాస్తవానికి అవి మనల్ని ఆధ్యాత్మిక పరిధికి ఎంతో దూరంగా తీసికొనిపోతాయి. వారి అనుచరులు కూడ తమ విచక్షణా జ్ఞానాన్ని

కోల్పోయి దాని వివిధ ఛాయలు, వర్ణాలలో దానిని నిర్ణయించగల సమర్థతలేని వారయ్యారు. వారు కేవలం వర్ణమయతలోనే ఆసక్తి కలిగి వుంటారు. వారి యాంత్రిక మనస్సులకు యాంత్రిక సాధనలను చెప్పి నడిపించే యాంత్రిక గురువు మాత్రమే వారికి కావాలి. దాని ఫలితంగ వారు శాశ్వతంగ యాంత్రిక ఉత్పాదన యొక్క ఆకర్షణలోనే ఇరుక్కొని ఆగిపోతారు. కాని అందుకు వారిని మాత్రమే నిందించరాదు. మహాత్ములుగాను, ప్రపంచ మత గురువులుగాను నటించే ఆడంబర ప్రచారకులు వేదికలపైనుండి వారిలో నిదానంగా ప్రయోగించిన విష ప్రచారం యొక్క ప్రభావం వారిని అచేతనం కావిస్తుంది. నిజానికి వారు ఆ విష ప్రచారం యొక్క ప్రభావంతో పూర్తిగా నింపబడి ఉంటారు. దాని ఫలితంగ వారు కొన్ని మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన ఆకర్షణలవలన సృష్టింపబడిన అనేకరకాలైన మైకపు ప్రభావానికి అలవాటుపడుతారు. గురువులు కూడ వారి అనుచరులలో అటువంటి మైకపు ప్రభావాన్నే కలిగిస్తారు. అది వారి యింద్రియాభిరుచికి అనుగుణమైనది, కావున ఎక్కువగ యిష్టపడుతారు. గురువు స్థితి, శిష్యుడు స్థితి కూడ అటువంటిదే. ఒకడు తాను గొప్పవాడినని గర్వభావంతో నిండి వుండగా, ఇంకొకడు ఇంద్రియ భోగ వాంఛలో మునిగి ఉంటాడు. దానిని వారు ఆనందస్థితి అని పూర్తి తప్పు వివరణను యిస్తారు. నిజానికి ఆధ్యాత్మిక రంగం ఇంద్రియాల పరిధికి

అవతలనుండే మొదలవుతుంది. నిర్మోహమాటంగా చెప్పాలంటే ఇంద్రియాల అవధులను దాటని గురువు నిజానికి గురువే కాడు. అతడు జడత్వాన్ని తప్ప మరి దేనిని యీయలేడు. ఆధ్యాత్మిక స్థితిగ అది ఊహించడానికి కూడా భయంకరమైనట్టిది.

సహజమార్గంలో క్రింది దశలలో స్వల్పమైకపు స్థితిని పోలిన ఒకరకమైన తన్మయత్వాన్ని తరచు అనుభవిస్తాము. కాని అది పైన ఉదహరించిన జడత్వ స్థితికి నిశ్చయంగ విభిన్నమైనది. ఈ స్థితిని ప్రశాంతత యొక్క ఆనంద స్థితియని చెప్పడం మరింత యుక్తంగ ఉంటుంది. అది యింద్రియాల భార ప్రభావంతో బరువెక్కినటువంటిది కాదు. అభ్యాసి యింద్రియ ప్రభావంనుండి పూర్తిగా వేరుపడినట్లు భావిస్తాడు. దీనిని ఆత్మనృత్యంగ చెప్పవచ్చు. అది ఒక ఉన్నత స్థాయి నృత్యం. ఒక నర్తకుడు ఆ నాట్యంలో పూర్తిగ లీనమైనప్పుడు, అది శ్రీ కృష్ణ పరమాత్మ నాట్యానికి సమానం అవుతుంది. అది చూసేవారిని ఒక పారవశ్య స్థితికి తీసుకుపెడుతుంది. కాని యీ రకమైన నృత్యం యిప్పుడు అస్సలు తెలియదు, వాడుకలో లేదు. పురాతన గ్రంథాలు కూడ దానిని స్పష్టంగ ఉదహరించలేదు. శివుని తాండవ నృత్యానికి, దీనికి ఎక్కువ పోలిక వుంది. కాని శివుని నృత్యం యిది కచ్చితంగ ఒకటే కావు. అది మరింత స్థూలమైనది.

సాధనలో రెండంశాలున్నాయి. ఒకటి అభ్యాసం, మరొకటి గురువు సహాయం. దైవకృప యొక్క ప్రవాహాన్ని ఆకర్షించడంలో అభ్యాసికి సహాయకరంగ ఉండే ఆంతరిక స్థితులను సృష్టించుకోడానికి మాత్రమే అభ్యాసం ఉద్దేశించబడింది. ఇందులో స్వప్రయత్నం యిమిడి ఉంది. కాని స్వప్రయత్నం మాత్రమే సరిపోదు. అది గురు సహాయంతో అనుసంధించబడాలి. వాస్తవానికి మనం అంతిమ ధ్యేయాన్ని పొందడానికి అవసరం దైవకృప మాత్రమే. కాని ఆంతరికమైన చిక్కులవలన దాన్ని తనకు తానుగ పొందడం సాధకుడి సామర్థ్యానికి అతీతమైనట్టిది. ఆ కారణంగ గురువు సహాయం తప్పనిసరిగ అవసరం. ప్రారంభ దశలలో గురువు ద్వారానే దైవకృప అభ్యాసిలోకి ప్రవహిస్తుంది. అందువలననే దానిని తరచు గురుకృపగా వివరించడం జరుగుతుంది. అది గురువు ద్వారా వచ్చినా లేక సూటిగా వచ్చినా, రెండు సందర్భాలలోను వచ్చేది ఒకే దైవకృప. దానిని నేరుగా పొందే సామర్థ్యం అభ్యాసికి లేనంతవరకు అతడికి దానిని అనుగ్రహించే భారం గురువుపై ఉంటుంది. దానిని నేరుగా గ్రహించే సామర్థ్యాన్ని అతడు పెంపొందించుకున్నప్పుడు, గురువు బాధ్యత దాదాపు పూర్తి అయినట్లే. అయినప్పటికి కూడ జాగ్రత్త కోసం ఆయన

అతడిని గమనిస్తూ ఉండాలి. వాస్తవానికి నిజమైన గురువు నిర్వహించవలసిన అసలు ధర్మం యిదే.

సాధనకు గురువు యొక్క సహాయం ముఖ్యమైన అంశం. కావున ప్రాణాహుతి అనే యోగపద్ధతి ద్వారా శక్తిని ప్రసారం చేస్తూ ముందుకు నడిపించగల సమర్థుడైన గురువును అన్వేషించడం సాధకుడి బాధ్యత. ఆశించిన ఫలితాన్ని తీసుకురావడానికి యిది మాత్రమే ఫలప్రదమైన పద్ధతి. సహజ మార్గ విధానంలో ప్రాణాహుతి పద్ధతి ద్వారా దివ్యకృప సాధకుడివైపు మరల్చబడుతుంది. వాస్తవానికి అభ్యాసియొక్క ఆధ్యాత్మికోన్నతికి ప్రాణాహుతి అత్యంత స్వల్పవ్యవధిలో ఏంచేస్తుందో దానిని స్వప్రయత్నాలు ఒక పూర్తి దశాబ్ద కాలంలో కూడ చేయలేవు. గ్రంథాలలో చెప్పబడ్డ పురాతన పద్ధతులకు అనుగుణంగ ధ్యానాన్ని స్వతంత్రంగా అభ్యసించినప్పుడు తరచు తీవ్ర సమస్యలు ఉత్పన్న మవుతాయి. పూర్వ పద్ధతి ప్రకారం చేసే అభ్యాసంతో మనస్సుయొక్క నిర్విరామ క్రియా కలాపాలను ఆపడానికి దానితో పెనుగులాడుతూనే ఉండాలి. ఈ పెనుగులాట నిజానికి ఎటువంటి ప్రయోజనం లేకుండ యావత్కాలం కొనసాగుతూనే ఉంటుంది. ఆ విధంగా ధ్యానం దాదాపు జరగనే జరుగదు. కాలమంతా కేవలం పెనుగులాటలోను, చిత్తవృత్తులను అణచడంలోను వృధా అవుతుంది. ఈ మహత్తర కష్టాన్ని

అధిగమించడానికి, సహజమార్గ విధానంలో మనం సంపూర్ణంగా సుశిక్షితమై క్రమశిక్షణలో ఉన్న మనస్సును కలిగిన గురువు యొక్క శక్తితో మనలను కలుపుకోవాలి. అప్పుడు ఆయన శక్తి సాధకునిలో ప్రవహించడం మొదలుపెట్టి అతడి మనఃప్రవృత్తులను క్రమబద్ధం కావిస్తుంది. అందుచే అభ్యాసికి అత్యంత నిశ్చయమైనట్టి విజయాన్ని యీయడంలో ప్రాణాహుతికి ప్రధాన విలువ ఉంది. దైవ కృపవలన ప్రాణాహుతిద్వారా సహాయం చేయగల గురువును మనం పొందగలిగి నప్పుడు యుగాల తరబడి జన్మ జన్మల పర్యంతం అలసట కలిగించే శ్రమ మనకు తప్పుతుంది. అందుచే నీ మార్గదర్శకునిగా అటువంటివానిని అన్వేషించమని నేను మనఃపూర్వకంగా సలహా యిస్తాను. అటువంటి వారు అరుదు అయినప్పటికి వారు నిశ్చయంగ ఉన్నారు. నిజంగా పట్టుదల కనుక ఉంటే అసలైన అన్వేషకుడు అటువంటి వానిని గుర్తించడంలో ఎన్నటికి విఫలం కాడు.

దీనివలన ఏ విధంగాను నేను సాంప్రదాయ సిద్ధమైన గురుపరంపరా విధానాన్ని ప్రతిపాదించదలచలేదు. నా దృష్టికది మానసిక దాస్యం తప్ప వేరొకటి కాదు. మన విధానంలో ఇది సాధనకు ముఖ్యావసరాలైన పరస్పర ప్రేమ, సేవ, త్యాగ భావంతో కూడిన సర్వ మానవ సౌభ్రాతృత్వరూపంలో

ఉంటుంది. శిష్యులు తమలో పవిత్ర సంస్కారాలను పెంపొందించుకుంటారనే మిషతో, వారినుండి వ్యక్తిగత సేవను తమ హక్కుగా భావించి కోరడాన్ని తీవ్రంగ ఖండిస్తాము. దానికి భిన్నంగా, గురువు సేవా భావంతో పనిచేస్తూ అవసరం వచ్చినప్పుడు తాను శిష్యునకు ఆధ్యాత్మికంగానే కాక, శారీరకంగ కూడ సేవ చేయాలనే అభిప్రాయాన్ని మనము సమర్థిస్తాము.

ఆలోచించవలసిన తరువాత అంశం సరైన మార్గదర్శకుడిని లేక గురువును ఎన్నుకోవడం. ఆధ్యాత్మిక జీవితంలో గురువు పని అత్యంత ప్రముఖమైనది; అది వెలకట్టటానికి వీలులేని అంశం. కనుక మార్గదర్శకునిగ యోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకోవడంలో తగిన జాగ్రత్త తీసుకోవడం నిశ్చయంగా అవసరం. ఈ విషయంలో అత్యంత చిన్న పొరపాటు కూడ ఎంతో విపత్కరం అవుతుంది. వాస్తవానికి దైవం మాత్రమే నిజమైన మార్గదర్శి, గురువు. మనందరం అయన నుండే వెలుగును పొందుతున్నాము. కాని తన హృదయాన్ని అంత మేరకు పరిశుద్ధం చేసికున్నవాడు మాత్రమే అక్కడనుండి అది వస్తున్నట్లు గ్రహించగలడు. ప్రాపంచిక చిక్కులలో గాఢంగ చిక్కుకొని ఉన్న సామాన్య మానవుడు దానిని గ్రహించలేడు. అందువలన ఆ విషయంలో తనకు సహాయం చేయడానికి తన సహజీవులలో ఉన్నత ప్రతిభ గల వ్యక్తి అవసరం అతనికి ఉంటుంది.

మనం అతనిని మార్గదర్శి, గురువు, ప్రభువు, లేక మన యిష్టం వచ్చిన ఏ పేరుతోనైనా పిలువవచ్చు. కాని అతడు సేవ, త్యాగ భావాలతో పనిచేస్తూ పోషించే సహాయకుడు మాత్రమే. ఆయన పాత్ర అత్యంత ప్రముఖమైనది. ఎందువలనంటే, నిజమైన అన్వేషకుణ్ణి పైకి తీసుకువచ్చి అతడిలో స్థూలత్వపు ఆవరణల అడుగున పడి ఉన్న ఆ వెలుగుతో అతడిని జీవించేటట్లు చేసేది ఆయనే. ఆ విధంగా మేల్కొలుపబడిన వెలుగు బాహ్య ఆవరణలపై తన ప్రతిబింబాన్ని ప్రసరింపజేసి వాటినుండి స్థౌల్యాన్ని, మాలిన్యాలను తొలగిస్తుంది. క్రమ క్రమంగ అది వృద్ధి చెంది లోతుగా ఉన్న ఆవరణలపై గూడ పనిచేస్తుంది. స్వప్రయత్నాల వలన కూడ వెలుగును మేల్కొలుపవచ్చు. కాని దానికి అనేక సంవత్సరాల పర్యంతం విడువని పరిశ్రమ కావలసి ఉంది. ఈ కారణంగా యోగ్యుడైన గురువుతో సాంగత్యం అభ్యాసికి అపారమైన విలువ గలిగినట్టిది. ఎందువలనంటే, గురువు కూడ కర్తవ్యబద్ధుడై మార్గమందలి అవరోధాలను, ఆటంకాలను తొలగించడం జరుగుతూనే ఉంటుంది.

గురువు తాను అధికుడనని, అందరికన్న గొప్పవాడిననే భావాలతో నిండినవాడై ప్రవీణుడైన మార్గదర్శిగా యీ రంగంలో ప్రవేశించినట్లైన, అతడు స్పష్టంగా అసలు గురుపైన ఆ దైవంయొక్క స్థానాన్ని

ఆక్రమించినట్లవుతుంది. అందువలన, అతడు యితరులకు కావలసినంత మేరకు ప్రయోజనాన్ని చేకూర్చలేడనేది నిశ్చయం. కావున అతడు తానొక వినమ్రుడనని భావించుకొని ప్రేమ, సేవ భావాలతో ప్రవర్తించడం చాల అవసరం. అతడు వ్యక్తిగతంగాను, సామూహికంగాను తన సహజీవుల సేవకు తాను పూర్తిగా అంకితం కావాలి. ఆ సేవ ఆధ్యాత్మికమైనది, శారీరకమైనది కూడ కావచ్చు. అతడు ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక సేవలోనే నిమగ్నుడై అవసరమైతే శారీరక సేవ చేయడానికి కూడ అతడు సదా సిద్ధపడి ఉండాలి. అతడు అహంకార, ఆధిక్య, గర్వ భావాలు పూర్తిగా లేని వాడై వుండాలి. అతడు కేవలం సిద్ధాంతాలను బోధించేవాడుగ కాక, మానవుడు చేరుకోగలిగిన స్థితియొక్క అంతిమ అవధివరకుగల దూరాన్నంతటిని ప్రయాణించి అనంతత్వంలో సంపూర్ణలయాన్ని పొందిన అనుభవశాలి అయి ఉండాలి. అటువంటి వ్యక్తి మాత్రమే అభ్యాసిని ఆధ్యాత్మికమార్గంలో తీసికొనిపోవు గురువుగా పనిచేయడానికి అత్యంత అర్హతను కలిగి ఉంటాడు. ఆ సందర్భంలో ఆధ్యాత్మిక శక్తి దానంతట అదే నిరంతరం అతడినుండి ప్రసరిస్తూ అతడి చుట్టూఉన్న వారిని ప్రభావితం చేస్తుంది. కాని అటువంటి విశిష్టపురుషులు ప్రపంచానికి ప్రకృతిచే ప్రసాదింపబడుతారు. ప్రకృతి కార్యంకోసం మాధ్యమముగ పనిచేయడానికి ప్రకృతి యిచ్చాను సారంగ వారు ప్రపంచంలో ఆవిర్భవిస్తారు.

సాధ్యమైనట్లైన, లభ్యమయినట్లైన అటువంటి ఉన్నతాత్ముడినే అన్వేషించాలి. అది కానట్లయితే, ఆయన తరువాత లభ్యమైనటువంటి, అందుబాటులో ఉన్నటువంటి ఉన్నత పురుషునితో సంబంధాన్ని పెట్టుకోవాలి. ఆయన విస్తరణ (expansion) లో తను లయమయినట్లయితే అభ్యాసి కూడా అటువంటి విస్తరణనే పొందగలడు.

ప్రతి మహాత్మునకు, యోగికి ఒక పరిమితివరకు, అది ఎక్కువైనా, తక్కువైనా సరే, తనదైన విస్తరణ ఒకటి ఉంటుంది. కాని అన్వేషకుడి సంకల్పం దైవత్వంపై దృఢంగా నిలిచినప్పుడు, ఆ విధంగా అతడిలో చైతన్యము పొందిన దివ్యశక్తి అత్యంత అధిక విస్తరణను కలుగచేస్తుంది. క్రింది స్థాయిలలో విస్తరణ తక్కువగ ఉంటుంది. మన సంస్థలో ప్రతి అభ్యాసి తన సామర్థ్యానికి అనుగుణంగ విస్తరణను ఒక పరిమితివరకు పొంది వున్నాడు. భగవంతునితో సూటిగ సంబంధాన్ని ఏర్పరచుకోడానికి అదే కాలంలో ఉన్న అటువంటి మహోన్నత పురుషునితో అభ్యాసి సంబంధాన్ని పెట్టుకోవడం అత్యంత ముఖ్యమైన అవసరం. వేరు మాటలలో చెప్పాలంటే పరిపూర్ణుడిని (Perfect Being) పొందడమే దైవాన్ని పొందడం. శాస్త్రాలు కూడా యీ అభిప్రాయాన్నే సమర్థిస్తున్నాయి. అటువంటి మహాపురుషుడు ఆ కాలంలో అందుబాటులో లేనట్లయితే, ఆ

మహాపురుషునితో యధోచితమైన సంబంధాన్ని కలిగిన వ్యక్తితో సంబంధం పెట్టుకోవడమే సరైన మార్గము. అత్యంత శ్రేష్ఠమైనది అందుబాటులో లేనప్పుడు, ఆ తరువాతి శ్రేష్ఠమైన దానినే ఆశ్రయించాలి.

మహోన్నత ప్రతిభాశాలియైన గురువు తప్పనిసరిగ అవసరమనడానికి మరొక కారణం కూడ ఉంది. మన ఆధ్యాత్మిక పయనంలో మనం ఒక బిందువునుండి మరొక బిందువుకు వాటి మధ్యనగల స్థలాన్ని దాటుకుంటూ పురోగమిస్తూ ఉంటాము. తరువాతి బిందువుకు చేరుకోవాలంటే యీ మధ్యస్థలాన్ని దాటవలసి వస్తుంది. కాని వాటిని దాటునప్పుడు వాటి భోగాన్ని పూర్తిగా అనుభవించడానికి ఆ స్థలం అంతటా సమగ్ర యాత్ర చేయడం అవసరం. అది లేకుండ, అంతకన్న పైకి వెళ్లడం ఏ విధంగాను సాధ్యం కాదు. కేవలం స్వప్రయత్నంతోనే దీనిని సాధించపూనుకునే వ్యక్తి దాని చిక్కులలో ఇరుక్కొని నిరవధికంగ అందులోనే ఉండిపోతాడు. అతడు వాటినుండి బయట పడే ఆశే వుండదు. ఆ విధంగా జరగని వారు కొందరుండవచ్చు. కాని వారు చాల అరుదు. అది కూడ అసామాన్య ప్రతిభ కలిగి వుండి, ఆ దైవశక్తి అనుగ్రహాన్ని పొందినప్పుడు మాత్రమే సాధ్యము. ఆ దివ్య మూలంతో అవిచ్ఛన్నమైనటువంటి సంబంధాన్ని స్థిరపరచుకొన్న వ్యక్తియొక్క శక్తి

మాత్రమే నిశ్చయంగ మనల్ని ఆ చిక్కులన్నింటి గుండా సురక్షితంగ తీసికొనిపోగలదు. అందుకోసం ఆయనను ఆశ్రయించడం అవసరం కాదా? నిశ్చయంగ అవసరం. ఆయనను నీ ప్రభువని అన్నా, నీ సేవకుడని అన్నా నీవాయనను ఏ భావంలో తీసికొన్నప్పటికి ఆయన నీకు శిక్షకుడు, మార్గదర్శి, సామాన్యార్థంలో గురువు.

బిందువులకు మధ్యన ఉన్న స్థలములు అసంఖ్యాకములుగ ఉన్నాయి. మన యాత్రా మార్గంలో వాటి అన్నిటి గుండా వెళ్లవలసి వస్తుంది. ప్రతిభావంతుడైన సమర్థ గురువు సహాయంతో, యీ భోగ క్రమము చాలవరకు తగ్గుతుంది. ఈ స్థానాలలో అభ్యాసి ఉండవలసిన సమయం బాగా తగ్గింపబడి, దానివలన ఎక్కువ కాలము, శ్రమ వృథాకాదు. కాని గురుసహాయం ఉన్నప్పుడు "భోగము" ఎందువలన నిర్వీర్యము అవుతుందనేది కొంతవరకు విచిత్రంగాను, అసహజంగాను కనబడుతుంది. వాస్తవం ఏమిటంటే అభ్యాసి ఉంటున్న స్థానం యొక్క స్థితి అతడి చుట్టూ ఒక వల వలె ఏర్పడి అతడిని అందులో పూర్తిగా చిక్కుకొని ఉండేటట్టు చేస్తుంది. దానిని విచ్ఛిన్నం చేస్తేనే కానీ, అతడు యింకా వున్నతంగా వెళ్లడమనే ప్రశ్నే వుండదు. కేవలం స్వప్రయత్నంతో ఒక్కొక్కప్పుడు, కొంచెం ముందుకు వెళ్లవచ్చు. కానీ తిరిగి క్రిందికి

జారిపోవడం జరుగుతుంది. అనేక మంది ఋషులు యీ మధ్య స్థలాలను మొదట వున్న ఏవో కొన్నింటిని తప్ప, వాటిని యింతవరకు దాటలేకపోయినారని ప్రత్యక్ష పరిశీలన నిరూపిస్తోంది. తప్పించుకునే మార్గాన్ని కనుగొనలేక, వారు ఏదో ఒకదానిలో నిరవధికంగ తిరుగుతూ ఉన్నారు. బహుశః వారి గురువుకు ఆ మహోన్నత శక్తిని ప్రయోగించి మార్గాన్ని సుగమం చేయడానికి సరైన సామర్థ్యము, ప్రతిభ లేకుండడమే దానికి స్పష్టమైన కారణం. తమ స్వశక్తి మీద మాత్రమే ఆధారపడే వారు మొట్టమొదటి దశలోనో, రెండవ దశలోనో ఆగిపోతారు. గురు సహాయం ఉన్నప్పుడు "భోగము" యొక్క అవసరం ఎందుకు ఉత్పన్నం కాదో అర్థం చేసికోవడం ఏమంత కష్టం కాదు. నిజానికి "భోగము" అంటే పూర్వ కర్మల ప్రారబ్దాన్ని అనుభవించడమే కాదు; తాను చిక్కుకొని ఉన్న వల యొక్క ప్రభావాన్ని విచ్ఛిన్నం చేయడం కూడ. అది ఛేదించబడినప్పుడు మాత్రమే అభ్యాసి తరువాతి బిందువు వరకు వెళ్లగలడు. అది కూడ గురు సహాయంతో మాత్రమే సాధ్యమవుతుంది.

తమ ఆధ్యాత్మిక శిక్షణని తమకు తామే నిర్వహించుకొనడం సాధ్యము కాగలదనే పొరబాటు భావం కొందరిలో ఉంది. నేను యీ విషయాన్ని చర్చించడంలో గల ఉద్దేశం ఆ తప్పు భావాన్ని తొలగించడమే. అది కొంత

పరిమితి వరకు మాత్రము సాధ్యము కావచ్చు. అది కూడ సాధకుడు విశేష సామర్థ్యాలతో అనుగ్రహించబడి నప్పుడు మాత్రమే. అటుపై అది పూర్తిగా అసంభవం, అసాధ్యం. అందువలన మన సహచరులలో నిజంగా సమర్థుడైన వాని సహాయాన్ని అన్వేషించడమే ఏకైక పరిష్కారం.

సమర్థుడైన గురువునెన్నుకొనడం నిస్సందేహంగ మిక్కిలి కష్టమైన పని. నాస్వానుభవం ఆధారంగా యోగ్యతను నిర్ణయించే ఒక సులభ పద్ధతిని నేను మీకు తెలుపుతాను. నీకు ఒక వ్యక్తిని కలయుట తటస్థించినప్పుడు అతడి సాహచర్యం వలన శాంతి, నిశ్చలతా భావం పెంపొందుతున్నదో లేదోనని మరియు మనస్సుపై ఎటువంటి భార ప్రభావాన్ని కలుగజేయకుండా, మనస్సు యొక్క చంచల ప్రవృత్తులు తాత్కాలికంగానైనా శాంతించినవో లేదోనని అర్థం చేసికోవడానికి ప్రయత్నించాలి. అది ఆ విధంగా జరిగినప్పుడు అతడు నిన్ను మార్గమున ముందుకు తీసుకొని పోవుటకు తగిన వ్యక్తియని నిర్ధారించుకోవాలి.

ఇంకొక సమస్య కూడ ఉంది. అది ఏమన అటువంటి గురువు లభించి, అందుబాటులో ఉన్నప్పటికి కూడ, అతడు ఏదో ఒక అద్భుత మహిమను ప్రదర్శిస్తేనే కాని అతనిని సాధారణంగ నమ్మరు. ప్రాణాహుతి శక్తి గల

రాజయోగి మహిమలను నిస్సందేహంగ ప్రదర్శించగలడు. కాని అది అతడి పవిత్ర స్థానానికి అప్రతిష్టకరమైనది. కావున అతడట్లు చేయడానికి ఎన్నడు యిష్టపడడు. పైగా మహిమలు ఏవిధంగాను నిజమైన విశ్వాసాన్ని పెంపొందించవు కావున అవి ఏమాత్రం ముఖ్యమైనవి కావని ప్రత్యక్షానుభవం సంపూర్ణంగ నిరూపిస్తుంది. క్రీస్తు ఉదాహరణ మన ముందున ఉన్నది. ఆయన తన జీవితమంతా మహిమలను ప్రదర్శించారు. అట్లయినప్పటికి, ఆయనకు పన్నెండు మంది శిష్యులు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకడు తరువాత ఆయనకు శిలువ వేయించడానికి కుట్ర పన్నాడు! ప్రజలలో విశ్వాసం పెంపొందించడానికి ఆయన మహిమలు నిరుపయోగములైనాయని అది నిరూపిస్తోంది. వాస్తవానికి ఆయనుదాత్తమైన బోధనే ఆ తర్వాత ఆయనకు అంతపెద్ద అనుచరవర్గాన్ని చేకూర్చింది. అందువలన మహిమలపై కాక సత్‌తత్వముపైనే దృష్టిని నిలిపి ఉంచడం మనకు ఎంతో మేలు, శ్రేయస్కరం. మహిమలు చాలా అల్ప విషయాలనడంలో సందేహం లేదు. అవి అల్ప సిద్ధులు సామాన్య శక్తులు కల వారిచే కూడ ప్రదర్శింపబడుతాయి. ఒక మహాత్ముని కాని, యోగిని కాని గుర్తించడానికి మహిమ ప్రమాణం కాదు. పైగా ఇది దుర్బలులను, నమ్మి మోసపోయెడి ప్రజలను తమ గురుత్వపు వలలో చిక్కించుకోడానికి చతురులైన గురువులు ఉద్దేశపూర్వకంగా చేసే

మోసము. గురువు నెన్నుకునే విషయంలో చివరి నిర్ణయానికి వచ్చేముందు, ఆధ్యాత్మిక మార్గంలో అనుభవ సిద్ధులకు సంబంధించి, ఆయన శక్తి సామర్థ్యములందు సంపూర్ణ విశ్వాసముండాలి. అందుకు ప్రత్యక్ష మార్గంలో పరిశీలన, అనుభవముల ద్వారా విషయాలను నిర్ణయించడానికి ఆయనతో సతత సాంగత్యము కలిగి ఉండాలి. ఆ విధంగా నమ్మకము కలిగినప్పుడు ఆయనను విశ్వాసపూర్వకంగా నమ్మి, ఆయనపై దృఢంగా ఆధారపడాలి. సాధన విజయవంతమగుటకు యిది అత్యావశ్యకము. క్రమ క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో అతిముఖ్యాంశమైన విశ్వాసం వృద్ధి చెందనారంభిస్తుంది. సాధకుడి దృష్టిలో గురువు రూపం ప్రధానంగ ఉండడంతో పాటు, దాని వెనుక ఆయన స్మరణ ఉంటుంది. భావ చాపల్యాన్ని అధిగమించడంలో గురుస్మరణ ఒక ముఖ్యమైన అంశం. సులభ విజయానికి అది తప్పనిసరిగ ఉండాలి. స్మరణ ఉన్నప్పుడు, స్మరించబడేవారు కూడ సమీపంగానే ఉండి తీరాలి. ఇది అభ్యాసిని తన ప్రియురాలి వాకిలి తలుపులను తట్టుతున్నానన్న భావాన్ని పొందే స్థాయికి తీసుకొని పోతుంది. తన తలుపులను తట్టేది భక్తితత్పరుడైన అన్వేషకుడేనని నమ్మకం కలిగినప్పుడు దైవం తనకు తానే అతడిని లోపలకు తీసికొని పోవుటకు ద్వారము వద్దకు రావడం జరుగుతుంది. ఆ విధంగా మన మార్గాన ఉన్న అవరోధాలు విచ్ఛిన్నమై మనం ఆయన

వద్దకు ప్రవేశాన్ని పొందుతాము. కాని దానిని ప్రత్యక్షంగ అనుభవించినప్పుడు మాత్రమే మనం దాన్ని సంపూర్ణంగ అర్థం చేసికోవడం సాధ్యమవుతుంది. ఈ దశలో సాధకుడు దైవ లక్షణాలను తనలో మిళితం చేసికొనడం ప్రారంభిస్తాడు. అనగా ప్రధాన మూలమునుండి వచ్చే కాంతిలోకి మనం యిపుడు వచ్చినామని దాని అర్థం. ఆ విధంగా మనం మూలము వద్దకు వచ్చినాము. మనం యిప్పుడు అనంతం యొక్క సాగరంలో ఉన్నాం. మనం అందులో యీదడం ప్రారంభమయింది. ఇప్పుడు, అంతా పోయింది; స్మరణ, శరణాగతి యొక్క అత్యంత సూక్ష్మస్థితిగ పరిణామం చెంది దానికి మౌన ఆకాంక్ష, గుప్త నిర్విరామత అనుబంధమై, అదొక్కటే మనకు ఇప్పుడు ఏకైక సాధనగ మిగిలి వుంటుంది. ఆ స్థితి ఎటువంటి ఆకర్షణ గాని, రుచి గాని లేనిది. కాని దానిలో ఒక వింత ఆకర్షణ ఉంది; ఒక్క క్షణం కూడ దాన్నుండి విడిపోవడానికి యిష్టపడరు. నామట్టుకు నేను దానికి బదులుగ నా జీవితాన్ని కూడ త్యాగం చేయడానికి సిద్ధపడుతాను కాని దాన్ని ఎన్నటికి వదలుకోలేను. ఏమైనప్పటికి అది సత్‌తత్వము యొక్క ప్రారంభమే. అక్కడ పరిశుద్ధత, ప్రశాంతత, ఆనందములు కూడ లేవు.

ఇప్పుడొక వ్యక్తి దైవంలో లీనమై ఉండగా మరొక వ్యక్తి ఆ దైవం యొక్క భౌతిక ప్రదర్శనలో లీనమై ఉన్నాడనుకోండి. వారు పొందేదేమిటి? ఒకడు సత్‌తత్వాన్ని, మరొకడు దాని అనుకరణను పొందుతాడు. అందుకు దైవాన్ని తప్పుపట్టగలమా? నిశ్చయంగ తప్పు పట్టలేము. రెండు సందర్భాలలోను దైవధార ఒక్కటే. కాని వారు ఒక్కొక్కరు తమ శక్తి సామర్థ్యాలను అనుసరించి దానిలో పాలుపంచుకుంటారు. అందరకు ఒకే ప్రభుపైన ఆ దైవంతో సంబంధం కలవాడనై ఉన్నతులు, నిమ్నులు; గొప్ప, చిన్న అనే భావము లేశమాత్రమైన లేకుండ నా సహచరులందరితోను నేను సమానుడినని భావిస్తాను. వాస్తవానికి, మానవ రూపంలో ఉన్న వ్యక్తి మానవతాదృష్టిలో గొప్పవాడుగను, అధికుడుగాను భావింపబడినప్పటికి యదార్థమునకు అతడు అత్యంత అల్పుడే కావచ్చు. అతడు వ్యక్తిగతంగ శూన్యము కంటె ఏమీ ఎక్కువ కానప్పటికి అతడి అల్పత్వమే అతడి గొప్పతనం అవుతుంది. సున్నకు దాని ప్రాముఖ్యం దానికి ఉంది. ఎందువలనంటే దానిని ఏదేని ఒక సంఖ్యకు చేర్చినప్పుడు, అది దాని విలువను పదిరెట్లు పెంచుతుంది. భక్తి చివరకు మనలను యింతవరకు తీసికొని వస్తుంది.

మీ అందరికీ నా హృదయము ఒక క్రీడా రంగంగా అర్పిస్తున్నాను. దానిని ఒకడు తన వినోదముకొరకు విలాస స్థలంగ ఉపయోగించు కోవచ్చు; లేదా పిచ్చివానివలె తిరుగుటకు ఎడారిగానైనా ఉపయోగించుకోవచ్చు. అయినప్పటికి పోయినదేమీ లేదు. దాన్ని అతడు తన యిష్టం వచ్చినట్లు ఏవిధంగనైన ఉపయోగించుకోవచ్చు. ప్రతి ఒక్కరు దాని యందు స్వేచ్ఛగ స్థిరపడవచ్చు. ఆ ప్రదేశంలో ఒకడు తన స్వీయ ప్రతిబింబాన్ని, మరొకడు భగవంతుని ప్రతిబింబాన్ని దర్శించవచ్చు. సమానత్వము అనేది ప్రకృతి యొక్క లక్షణము. ప్రతి ఒక్కడు దానియందు తనకు చెందవలసిన భాగాన్ని పొందుతాడు. భగవంతుడు "సంవృత్తి" మరియు "సమదర్శి" గాను తెలియబడుతున్నాడు. నిజమైన గురువుకూడ తన హృదయం నిండా సమానత్వ భావాన్ని కలిగి ఉండాలి. అట్లు గాక పోయినట్లయిన, ఆ పనికి అతడెంత మాత్రము అర్హుడు కాడు.

* * *

# ఆధ్యాత్మిక సంపన్నత

- **కె.సి.నారాయణ**

సత్యపధము ప్రారంభించి ఈ దీపావళి నాటికి 13 ఏళ్ళు గడిచాయి. త్రైమాసికంగా నిరంతరాయంగా చదువరుల ఆశీర్వాదముతో పరిపూర్ణమయిన ఆధ్యాత్మిక సంచికగా తన కంటూ ఓ చోటు సాధకులమనస్సులో కల్పించుకోగలిగింది. అంతా మన గురుదేవుల ఆశీర్వాదఫలం. మొదట్లో ఆర్థికా భావమువలన ఈ పత్రిక చాల కొంచెము మూల్యమునకు అమ్మకంచేసినా, ఉదార హృదయముకల కొందరి అభ్యాసి సోదరీ సోదరుల సహాయంతో కొద్ది సంవత్సరములుగా ఉచితంగానే పంపిణీ చేయడం జరుగుతున్నది. అందువలన సాధకులందరూ సత్యపధమనే ఈ పత్రికను సద్వినియోగింప ప్రార్థన. దీపావళి యంటే నరకాసురుడూ, బాణాసంచాలు జ్ఞాపకమునకు వస్తాయి కాని, 16వేల స్త్రీలు చెఱనుంచి విడిపించబడిన విషయము జ్ఞప్తికి రాదు. జీవి స్వభావము పారతంత్ర్యము. దాని స్వాతంత్ర్యము భగవత్పార తంత్ర్యములోనే యుంది. 16వేల స్త్రీలు ఒక్కసారిగా శ్రీ కృష్ణ పరమాత్ముని చేరినపుడు, అన్ని జీవాత్మలూ జ్యోతిరూపులై తమ గమ్యమును చేరు దృశ్యము నా దృష్టిలో ఒక అపురూపమైన ఆధ్యాత్మికానుభవము. ఆ సుందర జీవిత తారకమగు దృశ్యము మనకు గోచరించకయున్నా, అభ్యాసీ సోదరీ సోదరులు ఒక చోట

చేరి పూజ్య బాబూజీ గారి మనో సామ్రాజ్యాన్ని చేరి నిరంతర మనో ఆనందాన్ని అనుభవించి నపుడు మనకు తత్తుల్యమయిన లయమనుభవమునకు వస్తుంది. సర్వం మధురమయి ఆ మధురానుభూతిలో ఒక్క పరతత్వంవినా ఏదీ ఎరుకలేని చైతన్యం, మన పాలిటి ఆధ్యాత్మిక గురువు, బంధువు, మిత్రుడూ, దైవమయిన పూజ్య బాబూజీ గారు తప్ప వేరెవ్వరూ మనకొసగలేరు. ఇది సాధకుల స్వానుభవము. పూజ్య బాబూజీ గారిపట్ల పారతంత్ర్యత అలవడనిదే అట్టి అనుభవము కలుగదు. భక్తి అంటే అదేదో మనంచేసే పూజ యని పలువురి నమ్మకము. భగవదనుగ్రహము లేక స్వప్రయత్న జన్యమగు భక్తి కూడా ఓ రకమైన భక్తి. భక్తి సద్గురు అనుగ్రహమువలననే గలిగినపుడు సాఫల్యత చెందుతుంది. అట్లే మనము గురు పారతంత్ర్యముగల వారమయి, గురుదేవుల అనుగ్రహము పొందినపుడే ఆశ్రితత్వము పొందిన వారమవుతాము. అటు తర్వాతే శరణాగతి. మన ఆధ్యాత్మిక సంపన్నతయంతా మనము భగవత్భోగ్యులమయినపుడే. ఆట్టి భోగ్యత్వమును పొందిన ఆనాటి శ్రీ కృపానుచరులయిన స్త్రీలూ, పూజ్య బాబూజీ గారి అనుచరులమయిన మనమూ ధన్యులమే.

( దీపావళి సంచిక 2005 : 12-4)

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
# HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log on to our website www.sriramchandra**.in** for registrations.

## IMPERENCE

**Centre for research and Training in**

**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,

East Marredpally, Secunderabad – 500 026

Ph: 040 – 27731223

**True *bhakti* is devoid of any physical desire related to the senses. It is actuated by the real craving — a craving which when fulfilled does not give rise to another in its place but puts an end to all cravings. It is in the true sense the reminiscence of the homeland which is the final end of our journey. As a rule the reminiscence of the home will keep the remembrance of God alive in our heart, and vice versa. It is in fact an end which is endless, and the craving for it is beyond the range of materiality, not to speak of the senses. It is what is commonly understood as realisation, oneness, destination or the end.**

- **Pujya Babuji Maharaj**